# 8

# పాపము మీద ప్రభువు తీర్పు

## (యెషయా 9:8-10:4)

దేవునియొక్క తీర్పు గురించి నాల్గు పేరాల్లో వివరణాత్మకంగా యున్నది. ఇక్కడ ప్రతి ఒక్క పదము ఏక కంఠంగా ముగిస్తుంది. “ఆయన కోపము చల్లార లేదు ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.”[1]

### ఎఫ్రాయిము యొక్క గర్వము (ఇశ్రాయేలు) (9:8-12)

ప్రభువు యాకోబు విషయమై వర్తమానము పంపగా
అది ఇశ్రాయేలువరకు దిగివచ్చియున్నది.
అది ఎఫ్రాయిముకును షోమ్రోను నివాసులకును ప్రజల కందరికి తెలియవలసియున్నది.
వారు – ఇటికలతో కట్టినది పడిపోయెను
చెక్కిన రాళ్లతో కట్టుదము రండి;
రావికఱ్ఱతో కట్టినది నరకబడెను,
వాటికి మారుగా దేవదారు కఱ్ఱను వేయుదము రండని
అతిశయపడి గర్వముతో చెప్పుకొనుచున్నారు.
యెహోవా వానిమీదికి రెజీనునకు విరోధులైనవారిని
హెచ్చించుచు వాని శత్రువులను రేపుచున్నాడు.
తూర్పున సిరియాయు పడమట ఫిలిష్తీయులును
నోరు తెరచి ఇశ్రాయేలును మ్రింగివేయవలెనని యున్నారు.

ఇక్కడ ఈ విధంగా ఆరంభమవుతుందంటే, “ప్రభువు యాకోబు విషయమై వర్తమానము పంపగా అది ఇశ్రాయేలువరకు దిగివచ్చియున్నది” (8 వచనం). దీన్ని ఈ విధంగా అనువదించవచ్చు. ప్రభువు యాకోబుకు వ్యతిరేకంగ మాట సెలవిచ్చియున్నాడు. కాని అది ఇశ్రాయేలుకు (వ్యతిరేకంగా) అడ్డం తిరిగింది. “సందేశము,” లేక “వాక్కు” అసలైన భాషలో ఎంతో స్పష్టంగా గంభీరంగా చెప్పబడింది. దాని అర్థమేమంటే “జరిగిన ఒక సంభవం లేదా ఒక సంఘటన”[2] అని ఇశ్రాయేలు ఏదో ఒకటి సంభవించడానికి సిద్ధంగావున్నది.

ఉత్తర రాజ్యం 8 మరియు 9 వచనాల ప్రకారం మూడు పేర్లతో ముడిపడియున్నది – “యాకోబు,” “ఇశ్రాయేలు,” మరియు “ఎఫ్రాయిము” – దానికి తోడు ఒక పదజాలము వాడబడియున్నది “సమరయ పుర నివాసులు” అని.

గర్వము, విగ్రవీగుడు స్వభావాలు ఇశ్రాయేలు యొక్క పాపానికి మూల కారణాల య్యాయి. “నాశనమునకు ముందు గర్వము నడచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును” (సామెతలు 16:18) నుండి వారు పాఠం నేర్చుకోలేదు. వారు వారివారి సొంత జ్ఞానాన్ని ఆధారం చేసుకొని దేవుని జ్ఞానాన్ని తృణీకరించారు. అలాచేయడంలో ఇశ్రాయేలీయులు వారి చేతులారా నాశనాన్ని తమ తలలమీదకు తెచ్చుకున్నారు.

10వ వచనంలో వారి విర్రవీగుడుతనం బయటపడుతుంది. వారెంత అతిశయించారంటే, ఏ విపత్తు సంభవించినా వారింకా శ్రేష్ఠమైన వస్తు సామాగ్రితో పునః నిర్మించుకోగలం అంటున్నారు.

వారి గర్వముతో కూడిన పాపంవలన "యెహోవా వానిమీదికి రెజీనునకు విరోధులైనవారిని హెచ్చించుచు వాని శత్రువులను రేపుచున్నాడు" (11 వచనం). వారి శత్రు సమూహాలు తూర్పు పడమరల చుట్టు అలముకున్నారు. సిరియా శేష జనము ("ఆర్మేనియనులు"; 12 వచనం), వారు వాస్తవానికి వారి సహకారులు, చివరకు శత్రువులుగా తయాంవుతారు. ఇన్ని జరిగినప్పటికి దేవుని కోపం చల్లారలేదు. ఆయన హస్తము వారిమీదకు చాపబడే యున్నది. ఇశ్రాయేలు ఒక పాఠాన్ని నేర్చుకొని, పశ్చాత్తాపంతో దేవుని వైపుకు తిరుగుతారని కొందరనుకుంటారు. కాని వారలా చేయలేదు. అందుచేత దేవుని ఉగ్రత కొనసాగింది. ఇన్ని జరిగినప్పటికి దేవుని వాగ్దానం నెరవేరుతునేయున్నది (అపొస్తలుల కార్యములు 3:19).

## ఇశ్రాయేలును త్యజించుట (9:13-17)

అయినను జనులు తమ్ము కొట్టినవానితట్టు తిరుగుట లేదు
సైన్యములకధిపతియగు యెహోవాను వెదకరు.
కావున యెహోవా ఇశ్రాయేలులోనుండి
తలను తోకను తాటికమ్మను రెల్లును
ఒక్క దినమున కొట్టివేయును
పెద్దలును ఘనులును తల; కల్లలాడు ప్రవక్తలు తోక.
ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు
వారిని వెంబడించువారు వారిచేత మ్రింగివేయ బడుదురు.
వారందరును భక్తిహీనులును దుర్మార్గులునై యున్నారు
ప్రతి నోరు దుర్భాషలాడును
కాబట్టి ప్రభువు వారి యౌవనులను చూచి సంతోషింపడు.
వారిలో తలిదండ్రులు లేనివారియందైనను
వారి విధవరాండ్రయందైనను జాలిపడడు.
ఈలాగు జరిగినను ఆయన కోపము చల్లారలేదు
ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.

"ప్రజలు" మరియు "సైన్యములకధిపతియగు యెహోవా" (13 వచనం) అనే మాటలు హెబ్రీ భాషలో ఎంతో మహా ఉత్కృష్టమైనవి, ఎందుచేతనంటే అందరిని ఆకర్షించి ఆకట్టుకునేందుకు. అవి క్రియా పదాలకంటే ముందుగా వాడబడినవి. J. Alec Motyer గారు ఎంతో వివేచనతో యిలా అన్నాడు, "దేవునినుండి పారిపోవడానికి ఒకే ఒక మార్గము, *ఆయనవద్దకు పరుగెత్తిరావడం* మాత్రమే."[3]

"తల" మరియు "తోక" (14, 15 వచనాలు) – నాయకుడు మరియు ప్రవక్త అనేవారు ఒకే రోజున కొట్టివేయబడుదురు. ఇది క్రీ.పూ. 722లో ఆ సమరయ నాశనం గురించి ప్రస్తావించబడింది. రెండవ యరోబాము క్రీ.పూ. 746లో మరణించిన అనంతరం ఎంత అలజడి భయాందోళనలు ఇశ్రాయేలును కబళించివేశాయి అన్న సందర్భాన్ని కూడ యిది తెలియజేస్తుంది. అతని అనంతరం సరైన నాయకుడు నాయకత్వం లేక బాధపడ్డారు. అతని

తర్వాత ఆరుగురు రాజులు పరిపాలించారు. వీరిలో ఐదుగురు వారి ముందువారిని చంపి అన్యాయంగా సింహాసనాన్ని పట్టుకున్నవారే.

ఒక దేశంగాని (సంఘంగాని) ఒక నాయకునికి మంచి ఆధిక్యత సంపాదించడమనేది ఒక కలలో మాటే. అబద్ధాన్ని బోధిస్తూ (16 వచనం), సామాన్యమైన ప్రజల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్నది నాయకులు.

దీనికి కారణంగా అ దేశ ప్రజలు నిర్దేవులైయ్యారు. ప్రతి నోరు "అవివేకాన్ని" వదరుచున్నది (17 వచనం). అవివేకం అసహ్యామైన భాష మాట్లాడుతుంది. దయ కనికరాలు కానరాని వ్యర్థమైన కఠినమైన భాష దుర్భాషలాడుతుంది అని అర్థం.[4] దైవ భయంలేని ఈ పాపంవలన దేవుని తీర్పు అనే హస్తం ఇశ్రాయేలు నెత్తుల మీదకు "చాచబడియున్నది."

## మ్రింగివేయు దహించు అగ్ని (9:18-21)

భక్తిహీనత అగ్నివలె మండుచున్నది
అది గచ్చపొదలను బలురక్కసి చెట్లను కాల్చి అడవి పొదలలో రాజును
అవి దట్టమైన పొగవలె చుట్టుకొనుచు పైకి ఎగయును.
సైన్యముల కధిపతియగు యెహోవా ఉగ్రతవలన దేశము కాలిపోయెను.
జనులును అగ్నికి కట్టెలవలె నున్నారు
వారిలో ఒకనినొకడు కరుణింపడు.
కుడిప్రక్కన ఉన్నదాని పట్టుకొందురు గాని
ఇంకను ఆకలిగొని యుందురు;
ఎడమప్రక్కన ఉన్నదాని భక్షించుదురు గాని
ఇంకను తృప్తిపొందక యుందురు
వారిలో ప్రతివాడు తన బాహువును భక్షించును
మనష్షే ఎఫ్రాయిమును ఎఫ్రాయిము మనష్షేను భక్షించును
వీరిద్దరు ఏకీభవించి యూదామీద పడుదురు.
ఈలాగు జరిగినను ఆయన కోపము చల్లారలేదు.
ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.

"భక్తిహీనత" (18 వచనం) అనేది భయంకరమైన దహించు అగ్ని కొలలతో పోల్చబడినది. అది దానికి అందుబాటులో ఉన్న దేనినైనా కాల్చి మసి చేస్తుంది. ఇలాంటి భయంకర విపత్తు, సంభవం అనగా అకస్మాత్తుగా అడవుల్లోనుండి అగ్ని వచ్చి పడి వారి వారి ఆస్తి పాస్తులను దహించివేసిన ప్రత్యక్ష అనుభవం గల వ్యక్తులు పైన చెప్పిన దాన్ని తప్పక అంగీకరిస్తారు. ప్రవక్త ఏమంటున్నాడంటే, "సైన్యములకధిపతియగు యెహోవా ఉగ్రతవలన దేశము కాలిపోయెను. జనులును అగ్నికి కట్టెలవలె నున్నారు వారిలో ఒకనినొకడు కరుణింపడు" (19 వచనం). "కోపాగ్ని" అనేది భయంకరమైన మాట. అది భక్తిహీనత పట్ల దేవుని వైఖరి ఎలాంటిదో వివరిస్తుంది. పాపం కారణంగా భయంకరమైన విపత్తు ప్రజలపై పడుతుంది. ఈ వచనాలు ఇశ్రాయేలులో ఉన్న అసహనం వారిలో దయ కరుణలు సన్నగిల్లిన సందర్భాలను వివరిస్తున్నాయి. వారిలో ఎవడూ "ఒకనినొకడు కరుణించడు" అంటూ ప్రవక్త ఎంతగానో విలపిస్తున్నాడు "వారు తృప్తినొందకయున్నారు" (20 వచనం). చూడ్డానికి యిది ఎలావుందంటే వారు వారి జనాంగం మీద ఒక నరభక్షకుడు ఎలా చెలరేగుతాడో అలా

చెలాయిస్తున్నారన్నట్లు అర్థమవుతుంది: “మనష్షే ఎఫ్రాయిమును ఎఫ్రాయిము మనష్షేను భక్షించును వీరిద్దరు ఏకీభవించి యూదామీద పడుదురు” (21 వచనం). అందుకే పౌలు క్రైస్తవులకు ఈ విధమైన హెచ్చరిక చేస్తున్నాడు, “అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి” (గలతీయులకు 5:15). వారు చేస్తున్న క్రియల ఫలితంగా వారిపై పడుతున్న శిక్ష ఇశ్రాయేలీయులను ఏ విధంగా కూడ మారుమనస్సు పొందడానికి వారిని నడిపించలేదు. అందువల్ల వారిపై తీర్పును ప్రకటిస్తూ దేవుని బాహువు చాచియున్నాడు.

## సాంఘీక అన్యాయము, దురాగతాలు (10:1–4)

తర్క విధానంగా వాస్తవాన్ని బట్టి చూచినట్టయితే ఈ వచనాలు 9వ అధ్యాయంలో ముడివడియున్నాయి; ఎందుచేతనంటే ఈ భాగంలోని వివరణ, దేవుని తీర్పు గురించి 9:8లో వివరించిన దాన్ని సంపూర్తి చేస్తుంది కాబట్టి, ఇక్కడ పాపం ఎవరికి ఆపాదించబడింది అంటే అధికారగణానికే. వారు న్యాయాన్ని వారి హస్తగతం చేసుకొని ప్రజలకు సరైన న్యాయం తగులకుండ అడ్డుకుంటున్నారు. న్యాయాన్ని స్వయంగా సాగనివ్వడం లేదు.

> విధవరాండ్రు తమకు దోపుడుసొమ్ముగా ఉండవలె ననియు
> తలిదండ్రులులేనివారిని కొల్లపెట్టుకొనవలెననియు కోరి
> న్యాయవిమర్శ జరిగింపకుండ దరిద్రులను తొలగించు టకును
> నా ప్రజలలోని బీదల న్యాయమును తప్పించుటకును
> అన్యాయపు విధులను విధించువారికిని
> బాధకరమైన శాసనములను వ్రాయించువారికిని శ్రమ.
> దర్శనదినమున దూరమునుండి వచ్చు ప్రళయదినమున మీరేమి చేయుదురు?
> సహాయమునొందుటకు ఎవరియొద్దకు పారిపోవుదురు?
> మీ ఐశ్వర్యమును ఎక్కడ దాచుకొందురు?
> వారు చెరపట్టబడినవారి క్రింద దాగుకొనుచున్నారు
> హతులైనవారి క్రింద కూలుచున్నారు
> ఈలాగు జరిగినను యెహోవా కోపము చల్లారలేదు
> ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది (1–4 వచనాలు).

న్యాయనిర్దేవతలు (“అంటే దుష్టత్వపు చట్టాలు చేసేవారు”; 1ఎ వచనం) మరియు ప్రభుత్వం చేసే నాయకులు (“అంటే అవినీతికి సంబంధించి నిర్ణయాలు నిరంతరం చేస్తూ నమోదు చేస్తారు”; 1బి వచనం) మరియు వీరందరిని దేవుడు ఖండిస్తున్నాడు. వారు వారి సొంత మేళ్ళకోసం వారి అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు. అది కూడ నిస్సహాయులైన ప్రజల నోళ్ళు మూయించి నష్టం చేయడం ద్వారానే.

సాంఘీక న్యాయం నోచుకోని అభ్యార్థులలో నాలుగు రకాలైన వర్గాల గురించి 2వ వచనంలో వివరించబడింది: “అక్కరలోవున్నవారు,” “బీదలు,” “విధవరాండ్రు” మరియు “అనాథలు” వాస్తవానికి విధవరాండ్రు, మరియు అనాథలు, “అక్కరలో ఉన్నవారు,” “బీద వర్గానికి చెందినవారవుతారు.” ఉత్తర ఇశ్రాయేలు కూడ అదే పాపాన్ని చేస్తుందని వారు బీదలు అక్కరలో ఉన్నవారికి బాగా అన్యాయం చేస్తున్నారని ఆమోసు ఖండించాడు (ఆమోసు 2:6–8; 4:1; 5:11; 8:6).

పాప పంకిలంలో కొట్టిమిట్టాడుతున్న ఈ ప్రజలను ప్రభువు ఎలా దర్శిస్తున్నాడో అన్న సందర్భానికి సంబంధించిన మూడు తప్పించుకోలేని ప్రశ్నలను ప్రవక్త అడుగుతున్నాడు (3 వచనం). దుష్టత్వం చేసే వారి మీదకు దేవుని శిక్షపడుతున్నప్పుడు యిక తప్పించుకోవడం అంటూవుండదు, "శిక్షించుట," "దర్శించుట" అనే హెబ్రీ పదానికి సరైన అనువాదం "దర్శించుట" అని చేయవచ్చును. అంటే దీని పూర్తి ఆంతర్య భావమేమనగా "గొప్ప శక్తులు జోక్యం చేసుకొనుట (సహజంగా దేవుడుగాని లేక రాజుగాని అయుంటాడు) ఎందుకంటే తన క్రిందవారితో మహాకష్టమైన మార్పులు జరగాలని."[5] ఇశ్రాయేలీయులు తెలుసుకోవలసిన విషయమేమంటే వారు ఎక్కడికి పారిపోలేరనియు, వాళ్ళ డబ్బు వారికి ఉపశమనం కలిగించడానికి అచ్చిరాదు.

దేవుని యొక్క శిక్ష దిగివచ్చినప్పుడు ఇశ్రాయేలు ప్రజలు నిస్సహాయులైయుంటారు. ప్రవక్త అంటున్నాడు "ఈలాగు జరిగినను యెహోవా కోపము చల్లారలేదు ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది" (4 వచనం). అయినప్పటికి దేవుని "బాహువు" శిక్షించడంలో "చాపబడియున్నది."

సూచనలు

[1]చూడు 9:12, 17, 21; 10:4. [2]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 251. [3]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 108. [4]"అసహ్యమని" తర్జుమా చేయబడిన పదము "దుస్కార్యము" అని యెహోషువ 7:15లో తర్జుమా చేయబడింది మరియు న్యాయాధిపతులు 19:24లో "వెట్టిపని" అని ఉంది. [5]R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke, eds., in *Theological Wordbook of the Old Testament,* vol. 2 (Grand Rapids, Mich.: Kregel Publications, 1970), 732.

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

### ❖❖❖ శిక్షా దండము ❖❖❖
### (9:8–21)

9వ అధ్యాయం మొదటి భాగంలో నిరీక్షణా, నిశ్చయతతోకూడిన ప్రవచనం నిండి యుంది, అంటే అది శిక్షార్థమైన దైవోక్తి అని చెప్పవచ్చు. యెషయా యిలా అన్నాడు, "ప్రభువు యాకోబు విషయమై వర్తమానము పంపగా అది ఇశ్రాయేలువరకు దిగివచ్చియున్నది" (8 వచనం). ఆరామీయులు తూర్పు దిక్కునుండియు పిలిష్తీయులు పడమటనుండి జొరబడుచూ ఇశ్రాయేలును ఎంతో శ్రమకు గురిచేశారు (12 వచనం), కాని ఈ యిద్దరు శత్రువులే కాదు ఇశ్రాయేలు శ్రమకు కారణం కాని యింకెంతో ఉన్నది. ప్రభువే తన బలమైన బాహువును వారికి వ్యతిరేకంగా చాచి ఉంటాడు, ఇంత గొప్ప దండన శిక్షణ, ఒకరి మీద కొచ్చి నట్టయితే వారు వెంటనే వెను దిరిగి మారుమనస్సు పొందుతారు అని మనం అనుకోవచ్చు లేదు వారింకా మారుమనస్సు పొందకుండ హృదయాన్ని కఠినం చేసుకున్నారు.

ఇశ్రాయేలును దేవుడు క్రమశిక్షణ చేస్తున్న విధానాన్ని మనం గమనిస్తే మనం మన హృదయాలకు హత్తుకుని నేర్చుకునే అనేక విలువైన సత్యాలు వెలుగులోకి వస్తాయి. ఇక్కడ "చాచియున్న దేవుని బాహువు" అన్న అంశాన్ని గురించి ఏ పాఠం మనం నేర్చుకోడానికి లభిస్తుంది?

*మనం దేవుని స్వభావ లక్షణం నేర్చుకుంటున్నాం.* దేవుడు పాపాన్ని ఎలా లక్ష్యంచేస్తున్నాడు? ఆయన తన ప్రజల్లో కనబడే పాపాన్ని చూచి చూడనట్లుంటున్నాడా? "కాదు" అని యెషయా కుండబద్దలు కొట్టి చెబుతున్నాడు. దేవుడు నీతిమంతుడు ఆయన పాపాన్ని చూచిచూడనట్టు ఉండడు. తన ప్రజలు మారుమనస్సు పొందాలని కోరుచూ వారికి ఒక సందేశాన్ని అందిస్తున్నాడు. ఆయన వారినెంతో బ్రతిమాలుతాడు, హెచ్చరిస్తాడు మరియు ఎంతో ఓర్పుతో వేచియుండి కనిపెడతాడు, కాని వారిలో మారుమనస్సు కనిపించదు, ఆయన పాపాన్ని శిక్షిస్తాడు.

*మానవుని పశ్చాత్తాపపడని స్వభావాన్ని కళ్ళారా చూస్తున్నాం.* మనిషి అంత విచక్షణా రహితునిగా యున్నాడా? ఋజువును అంగీకరించిన హృదయాన్ని కలిగి, వాస్తవాలను సైతం ప్రక్కకు నెట్టి దేవునికి తన ముఖాన్ని త్రిప్పివేస్తున్నాడా? యెషయా అంటున్నాడు, "అయినను జనులు తమ్ము కొట్టినవానితట్టు తిరుగుట లేదు ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది" (13 వచనం). ఆ దేశం మీదకు దేవుడు తీసికొనివచ్చిన క్రమశిక్షణను ఆ ప్రజలు అంగీకరించలేదు. ప్రజలు వారి మాట వినక కఠినహృదయాలను అగపరుస్తున్నారు. ప్రేమగల మానవుని పట్ల మానవుని వైఖరిని చూస్తుంటే మనకెంతో ఆశ్చర్యకరమవుతుంది, ఎందుకంటే మారుమనస్సు, ఒప్పుకోలు స్వభావం అతనికిలేదు. దేవుని పట్ల కఠిన హృదయం కలిగియున్నాడు. ఆయన హెచ్చరిక వినడం లేదు. ఆ రోజుల్లో అదే పరిస్థితి ఈ రోజుల్లోను – అదే పరిస్థితి.

*అపనమ్మకస్తులైన నాయకత్వం వల్ల ఎలాంటి విషాదం ఎదుర్కొనవలసి వస్తుందో మనం గుర్తుంచవలసినంతగా మనం వత్తిడి పొందుచున్నాము.* దేవుని ప్రజలు ఏదో చూచాయగా తప్పిపోవడం మాత్రమే కాదు, అసలు వారు నిర్దేవులై పాపంలోకి జారిపోతున్నారు. యెషయా యిలా అంటున్నాడు, "ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు వారిని వెంబడించువారు వారిచేత మ్రింగివేయబడుదురు" (16 వచనం). ప్రజా నాయకులు సరిగా పాలించని కారణ ంగా చీకటి రోజులొచ్చాయి, పరిస్థితులు అంధకార భంగురమయ్యాయి. కాని ఈ విషయంలో దేవుడు ఆయా నాయకులను దీనికి బాధ్యులుగా లెక్క అడుగుతాడు.

*ఈలాంటి భయంకర విపత్తులో కూడ, పాపం యొక్క బీభత్సాన్ని కళ్ళారా చూడగలము.* ఒక దేశానికి దేశాన్నే పాపం ఎలా పతనం చేయగలదు? యూదాకు ఏమి సంభవించిందో జాగ్రత్తగా చదవండి. ఏ ఒక్క వ్యక్తి అయినా దేశమయినా పాపంతో విజయాన్ని సాధించాలంటే కుదిరే పనికానేకాదు, ఆ దేశం చిన్నాభిన్నమై పోతుంది. ఒక పిచ్చి కుక్క పనేంటంటే: కరవడం అమాంతంగా మింగడం. పాపం యొక్క లక్షణం కూడ అదే; యిక నాశనం చేయడం మనిషి జీవితాన్ని సగం చేయడమే దాని పని. యెషయా యిలా అన్నాడు, "భక్తిహీనత అగ్నివలె మండుచున్నది అది గచ్చపొదలను బలురక్కసి చెట్లను కాల్చి అడవిపొదలలో రాజును అవి దట్టమైన పొగవలె చుట్టుకొనుచు పైకి ఎగయును" (9:18).

దేవుడు నీతిమంతుడు కాబట్టి పాపాన్ని అసహ్యించుకుంటాడు. దుష్టత్వంతో ఆయన

సహవాసం చేయడు. పశ్చాత్తాప స్వభావం లేని మనుష్యుల్ని తప్పక దండిస్తాడు. దేవుడు లేని (నిర్దేవ) దేశానికి ఆయన తీర్పు తీరుస్తాడు, వారు వారివారి నాయకులవలన పాపంలోకి ఈడ్వబడినప్పటికి. ఆయన నీతి ఆయనను అలా చేయడానికి ఆయన ఆదేశిస్తుంది. పాప స్వభావాన్నిబట్టి దేవుడు తన కోపాగ్నితో పాపాన్ని శిక్షిస్తు శిక్షణ చేస్తున్నాడు. నీతియు పాపము రెంటికి ఎలాంటి పొంతన లేదు, అవి కలిసి నివసించలేవు.

ఇక్కడ "చాచియున్న దేవుని బాహువు" అనే దానినుండి ఒక మంచి పాఠాన్ని మన హృదయాలకు హత్తుకొందుముగాక!

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

### ❖❖❖ బైబిల్లోని దవడలు ❖❖❖
### (9:11-13)

యూదాను చుట్టుముట్టిన ఎంతో శక్తివంతమైన శత్రువుల గురించి యెషయా 9:11, 12 వచనాలు ఎంతో వివరణాత్మకమైన భాషలో వర్ణించబడియున్నది. వారంతా "దవడలు" అని బైబిల్లో పిలువబడినారు: "తూర్పుగా ఆరామీయులు పశ్చిమంగా ఫిలిష్తీయులు. ఫిలిష్తియా ఈశాన్య దిశగానున్న ఒక తెరచిన నోరు మరియు సిరియా (ఆరాము) ఇశ్రాయేలుతో జతపడి మరొక తెరచిన నోరుగా ఉన్నది." శక్తివంతమైన ఈ రెండు కలిసి నోరంతా బాగా తెరిచి యూదాను అమాంతంగా "మ్రింగివేయవలెనని" సిద్ధంగా ఉన్నవి.

12వ వచనం చివరి భాగంలో ఎలా వివరించబడినదో గమనించండి: "ఆయన బాహువు యింకను చాచబడియున్నది" ఇది యెషయా యొక్క పాఠ ముఖ్య అంశము. అతని ఉద్దేశము కొంత విరామమైన తర్వాత మరలా పునరుత్థానమవుతుంది. 5:25లోను 9:17, 21 మరియు యెషయా 10 (4, 10, 14 వచనాలు చూడు). ప్రభువు తన ప్రజలను శిక్షిస్తూ వారు యింకా ఆయన మాటలు వారు పెడచెవిని పెట్టినారు, "అయినను జనులు తమ్ము కొట్టినవానితట్టు తిరుగుట లేదు," "సైన్యములకధిపతియగు యెహోవాను వెదకరు" (యెషయా 9:13).